# విశాలాంధ్ర
## కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శుక్రవారం సా॥ 6-22
సహరీ : శనివారం ఉ॥ 04-43

## గుడివాడ రోడ్‌షోలో చంద్రబాబునాయుడు

**విశాలాంధ్ర - గుడివాడ :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గుడివాడలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమాంలో భాగంగా గురువారం జిల్లాలో జరిగే 2వ రోజు నిమ్మకురు నుండి పామర్రు మీదుగా గుడివాడ రూరల్ మండలంలోని రామనపూడి వద్ద టిడిపి నేతలు చంద్రబాబుకు స్వాగతం పలికారు. అనతరం పామర్రురోడ్డులోని పెద్దకాలువ సెంటర్ నుండి పట్టణంలో ప్రదాన రాహదారుల మీదుగా స్ధానిక నెహుచౌక్‌లో నారా చంద్రబాబునాయుడు రోడ్ షోలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వెనిగండ్ల రాములు అధ్వర్యంలో నెహుచౌక్ సెంటర్‌లో చంద్రబాబుకు గజామాలతో ఘన స్వాగంతం పాలికారు. అక్కడ నుండి వికెఆర్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల వరకు రోదు షో నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఎన్‌టిఆర్ కుమార్డు రామకృష్ణ, టిడిపి నాయకలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వంకు సాదర స్వాగతం

**విశాలాంధ్ర-విజయవాడ :** 'మోదీ హఠావో- దేశ్ బచావ్' పేరుతో సీపీఐ, సీపీఎం పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ప్రచార భేరి' ప్రారంభ సభలో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బినయ్ విశ్వంకు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు సాదర స్వాగతం పలికారు. గురువారం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి బినయ్ విశ్వంకు పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు వెంట పార్టీ యువ నాయకులు ఉన్నారు.

## 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రోల్ అధికారులను (ఈఆర్వోలను) ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి ఎంకే మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితాలలో మార్పులు చేర్పులు, ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ముద్రణ, పంపిణీ, ఎన్నికల పిటిషన్ల పరిష్కారం, ఓటర్ల జాబితాలపై క్లైములు అభ్యంతరాలు వాటి పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో 2023 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం తుది జాబితా ప్రకారం 14,61,634 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్‌ఓ. ఎం వెంకటేశ్వర్లు, వివిధ అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈఆర్వో లుగా ఉన్న ఆర్డీవోలు పద్మావతి, ఐ కిషోర్, డీఎస్‌ఓ పార్వతి, ముడ విసి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపర్నెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వీదుల్లో డీఎస్సీ అభ్యర్థులు

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** గత 25 సంవత్సరాల నుంచి పోరాటం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో 1998 డీఎస్సీ అభ్యర్థులు ఎట్టకేలకు మండల పరిషత్ పాఠశాలలో వీధులలో చేరారు. గురువారం మండలంలోని ఐదు మండల పరిషత్ పాఠశాలలైన ముత్రాశిపాలెం గమళ్ళపాలెం మామిళ్ళపల్లి ముసలినాయుకునిపాలెం గురజాడ (ఎస్టీ) లలో 98 మంది డీఎస్సీ అభ్యర్థులకి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చామని ఎంఈఓ బి.శ్రీనివాస్ తెలిపారు.

# 'మోడీని గద్దె దింపండి-దేశాన్ని కాపాడండి'

### గోడపత్రికల ఆవిష్కరణ

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలపై పోరాడాలని సీపీఐ జిల్లా ఇంచార్జ్ కార్యదర్శి తాటిపర్తి తాతయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో 'మోడీని గద్దె దింపండి..దేశాన్ని కాపాడండి' ప్రచార బేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రచారభేరి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, ప్రైవేటీకరణ విధానాలు మనందరం కలిసి, ప్రజలతో మమేకమై తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మన రాజ్యాంగ, ప్రజాస్వామిక హక్కులను కలిసికట్టుగా కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని అందుకు మనందరం కలిసి ఒకే తాటిపైకి వచ్చి మోడీ చేస్తున్న అరాచక పాలన అరికట్టేలా ముందుకు సాగాలని ఆయన విన్నవించారు. సీపీఎం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం నిర్మాణంపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ 32 మంది ప్రాణాలు బలిదానం ఇచ్చి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, దానికోసం గట్టిగా పోరాడాలని ఆయన కోరారు. సీపీఎం నగర కార్యదర్శి బురా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు బీజేపీ ప్రభుత్వం అప్పలంగా అప్పజెప్పడాన్ని మనందరం వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు ఓడుగు రత్నకుమారి, మోదుమూడి నాగరాజు, సీహెచ్ జయరాం, సీహెచ్ రాజేష్, ఎండీ యూనస్, తురక హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడలో...**

కేంద్రం ఏపీకి ఇస్తానన్న ప్రతేక హోదాను, విభజన హామి, పోలవరం నిర్మాణ పనులు అమలు చేయాలని సీపీఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అద్దాల ప్రసాద్, గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై, మోడిని గద్దె దింపండి, దేశాన్ని కాపాడండి అని జరిగే ప్రచార భేరి గోడపత్రికను అవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు పోలవరం నిర్మాణ పనులపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకంపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్ సత్యనారాయణ, గుడిపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరంలో...**

కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానలపై ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే ప్రచార భేరిను జయప్రదం చేయాలని కోరారు. గన్నవరం సీపీఐ కార్యాలయంలో గురువారం 'మోడీని గద్దె దింపండి-దేశాన్ని కాపాడండి' వాలపోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు పోలవరం నిర్మాణ పనులపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకంపై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, బందారు లక్ష్మయ్య, పూర్ణ, అబ్దుల్ మునర్, మురళి కృష్ణ,శేఖర్ పాల్గొన్నారు.

## 'మా నమ్మకం నువ్వే జగన్'

**విశాలాంధ్ర-కూచిపూడి :** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో భాగంగా గురువారం కూచిపూడి పంచాయతీ పరిధిలో గల క్లస్టర్ 10 లో కుటుంబాలకు వాలంటీరు బెజవాడ బాల దుర్గాప్రసాద్ గృహ సారథులుబి. నాగ మల్లేశ్వరరావు, ప్రమీల రాణి , కాన్వీనర్ కె.వి శ్రీనివాసరావు తో కలిసి, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి తెలియచేస్తూ, వారికి ఇంకా ఏమైన సమస్యల ఉన్నాయా? అని అడిగి తెలుసుకుని వాటిని కూడా పరిష్కారంకు తమ వంతు కృషి సల్పుతామని ఆయా కుటుంబాలకు హామీ ఇచ్చారు.

### పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

**విశాలాంధ్ర-బంటుమిల్లి :** మండలంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి యూవి సుబ్బారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ బంటుమిల్లి, అర్తమూరు, పెద్ద తుమ్మిడి, కొమ్మారెడ్డి హై స్కూల్, సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై పరిశీలన చేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి కెఎస్‌వి ప్రసాద్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కృత్తివెన్ను మండలం లోని సంగముడి జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రాన్ని కూడా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### 15న ఎస్ఐ-యూకే ఏడ్యుకేషన్ పెయిర్

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** యస్.ఐ, యు.కె అధ్వర్యంలో ఈ నెల 15న(శనివారం) బందర్ రోడ్ లోని పార్చున్ మురళీ పార్కు హెూటల్‌లో ఏడ్యుకేషన్ పెయిర్ నిర్వహిస్తూ నట్లు విజయవాడ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర తెలిపారు. గురువారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలో అతి పెద్ద ఏడ్యుకేషన్ పెయిర్‌ను విజయవాడలో నిర్వహిస్తున్నాం అన్నారు. స్కాలర్ షిప్, స్పాట్ అడ్మిషన్ ఉన్నాయన్నారు.విద్యార్థులు నేరుగా పాల్గొనలని అనుమానాలను నివృతి చేసుకొవాలన్నారు. ఇతర వివరాలు కోసం 8977522961 లో సంప్రదించాలన్నారు.

### వృద్ధులకు భోజనం

**విశాలాంధ్ర-గుడివాడ :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు భోజనం పంపిణి చేశారు. స్థానిక భాస్కర్ దియెటర్ ఎదురుగా గల భవిత మానసిక ద్వింగుల పాఠశాల, పాటిమిదగల కరుణాపీఠంలోని వృద్ధుల అశ్రంలో తూర్పుగోదావరి జిల్లా కలవలపల్లి గ్రామనికి చెందిన నిమ్మగడ్డ సూరిబాబు పుట్టినరోజును పురష్కరించుకుని ద్వింగులకు, వృద్ధులకు భోజనం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాకుల సత్యం, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, లయన్స్‌క్లబ్ సభ్యులు యలమర్తి కృష్ణారావు, నవభారత్ అధినేత షయ్యద్ గఫర్, షేక్ సయ్యద్, ,కంతేటి హరిబాబు, నీలంబరం, వి.అభినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్రఅని, కొత్త భారతావనిని నిర్మించడంలో తమవంతు కృషిని, నిజాయితీగా, అత్యంత అంకితభావం తో తమ విధులను నిర్వర్తించేలా కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కృషి చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కోరారు.రోజ్‌గార్ మేళా-మెగా జాబ్ మేళా యొక్క 4వ విడతను గురువారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ వెంట్‌లో 258 మందికి కొత్త రిక్రూట్‌మెంట్ లెటర్‌లు అందజేశారు. ముందుగా కేంద్రమంత్రి తో కలసి డివిజనల్ మేనేజర్ శివేంద్ర మోహన్, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి వేదికపైకి చేరుకుని రోజ్‌గార్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా ప్రధాని మోదీ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 71000 మంది అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన కేంద్ర ప్రభుత్వ నియామకాలను అభినందించారు. అవకాశం పొందిన వారి జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినం దుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. 10 లక్షల మంది నిరుద్యోగ యువతను వివిధ ప్రభుత్వ రంగాలలో మిషన్ మోడ్‌లో నమోదు చేయడమే మా ప్రభుత్వం యొక్క ప్రధాన ప్రాధాన్యత అన్నారు. గ్రూప్-సి,డి పోస్టులలో రిక్రూట్‌మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించటంలేదన్నారు. యువత కేవలం ఉద్యోగంగా పరిగణించకుండా మన దేశాల తోటి పౌరులకు సేవ చేసే అవకాశంగా భావించాలని సూచించారు.దేశంలో ప్రభుత్వ సేవ చేయడానికి నిబద్ధతతో 'కర్తవ్య పథాన్ని' గుర్తుంచుకోవాలని యువతకు సూచించారు.అనంతరం వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో కొత్తగా రిక్రూట్ అయిన వారికి నియామక పత్రాలను అందించారు.డిఆర్ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం విజయవాడ డివిజన్‌కు గర్వకారణమన్నారు. ఉజ్వలమైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం నియమితులైన వారిని అభినందించారు. రైల్వేలు, పోస్టులు, టెలికమ్యూనికేషన్స్, లేబర్ & ఎంప్లాయ్‌మెంట్ ఇతర విభాగాలకు చెందిన 258 కొత్త రిక్రూట్‌మెంట్‌లకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. రోజ్‌గార్ మేళా యువతకు శ్రేయస్సు-అభివృద్ధి యుగానికి నాంది పలుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎమ్ ఎమ్. శ్రీకాంత్(ఆపరేషన్స్) ఇతర కేంద్ర,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నిమ్మకూరు గ్రామస్తులతో చంద్రబాబు

**విశాలాంధ్ర-పెదపారుపూడి :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు జన్మించిన గ్రామంలో ఆయన శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడం ఎంతో అభినందనీయమని, ఆ ఉత్సవాలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ జీవిత చరిత్రను వివరించారు. సభకు వర్ల కుమార్ రాజా అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవాలలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, నాయకులు కలపాల కిషోర్, చందులూరి విజయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### మచిలీపట్నంలో డ్రైవింగ్ శిక్షణ కళాశాల

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, మచిలీపట్టణం డిపోలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణా కళాశాలను నిరుద్యోగ యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా డ్రైవింగ్ శిక్షణా కళాశాల ఏర్పాటు చేసినట్లు గురువారం మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖ, ప్రభుత్వ అగ్నిమాపకశాఖ, ప్రభుత్వ కార్పొరేషన్స్, వివిధ శాఖల సహకారంతో ఇప్పటివరకు 15 బ్యాచ్ లలో 246 మందికి శిక్షణ ఇచ్చి ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా హెవీ లైసెన్స్‌లు ఇప్పించారన్నారు. ఆర్టీసీ డ్రైవర్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ పొందిన 16వ బ్యాచ్ 15 మంది శిక్షణార్థులు శిక్షణ పొందారని అన్నారు. ఎల్ఎంవి లైసెన్సు ఒక సంవత్సరం సీనియారిటీ అభ్యర్థులు రూ.23 వేల, 600 వందల ఫీజు మచిలీపట్టణం డిపోలో చెల్లించి హెచ్‌వి డ్రైవర్ శిక్షణ పొందవచ్చని అన్నారు.

### ప్రజలు జగన్ వెంటే ఉన్నారు : ఎమ్మెల్యే సింహాద్రి

**విశాలాంధ్ర-చల్లపల్లి :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చల్లపల్లిలో గురువారం సాగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఆయన తనయుడు వికాస్ బాబు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళినప్పుడు ఊహించిన దానికంటే ప్రజల నుంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, ఘంటసాల జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీ, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, డైరెక్టర్ అబ్దుల్ అర్షద్, సర్పంచులు డొక్కు నాగేశ్వరరావు, కొల్లూరి కోటేశ్వరరావు, గొరిపర్తి సురేష్ బాబు, పీఏసీఎస్ చైర్మన్లు పాగోలు నాగ సీతారామరావు (ఫణి), పేరం నాగిరెడ్డి, అరజా శివశంకర్, వైసీపీ నాయకులు మద్దాల వీరాస్వామి, గొరిపర్తి రమేష్, కైలే దాస్, పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ

**విశాలాంధ్ర-గూడూరు:** కొకనారాయనపాలెం రైతు భరోసా కేంద్రంలో గురువారం మట్టి నమూనా సేకరణ గురించి గ్రామ వ్యవసాయ సహాయకుల డిఆర్‌సి ఏడిఏ శ్రీనివాసరావు, గూడూరు వ్యవసాయ అధికారిని కె. హేబ్సిభ రాణి వారి అధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ జె .పవన్ శిక్షణ ఇవటం జరిగింది. ఈ కార్యక్రమం మాట్టి నమూనాల సేకరణ పద్ధతి గురించి వివరించడం జరిగింది. మట్టి నమూనాల పరిశీలన వల్ల నేలలోని పోషకాల పరిమాణం మరియు నేల స్వభావం తెలుసుకోవచ్చు అని తెలిపినారు. దీనికి అనుగుణంగా రైతులు వాడుకోవాలన్నారు. ఎరువుల పరిమాణాన్ని అంచనా వేసి పెట్టుబడి కర్చులు తగించుకోవచ్చు అని ఏ డి ఏ శ్రీనివాసరావు తెలిపారు. పశువుల ఎరువు మరియు పచ్చి రొట్టె ఎరువుల వాడకంతో నేల సారవంతంగా మారుతుంది అని ఏ ఓ తెలిపారు.

## పీఎంసీసీ కిసాన్ అన్మోల్ క్యాంటీన్ ప్రారంభం

**విశాలాంధ్ర- విజయ వాడ (వన్ టౌన్) :** కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడి రైతుల పక్ష పాతిగా ఎన్నో పథకాలు ప్రారంభించారు. పిఎంసిసి కిసాన్ అన్మోల్ క్యాంటీన్ కార్డు పథకం (ఈ-అన్నదాత) రైతుల సహాయ కేంద్రంను ఆంధ్రప్రదేశ్ అంతటా నిర్వహణకు ఆయుష్ ఇన్ఫో సర్వీసెస్ వారు సేవా శాఖ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా ఈ అన్నదాత కార్డులను రైతులకు అందించటానికి కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం అవటం జరిగింది. ఈ అన్నదాత కార్డు పొందిన ప్రతి ఒక్క రైతులకు రూ. 5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని, ప్రమాద భీమా కింద రూ.25 లక్షల వరకు వర్తిస్తుందని రైతు కిసాన్ కార్డుతో 500 నుండి అంతకంటే ఎక్కువ కొనుగోలు చేస్తే 40% రాయితీ లభిస్తుందని ఇంతేకాక రైతులకు కావాల్సిన మరెన్నో సదుపాయాలను ఈ అన్నదాత కార్డు ద్వారా సన్నా చిన్నకారు రైతులందరూ సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుష్ ఇన్ఫో సర్వీసెస్ అధినేత మంచూరి సోమశేఖరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, సుధాకర్, గోవర్ధన్, అరుణ, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### శతాదక వృద్ధురాలు రామకోటమ్మ మృతి


రామకోటమ్మ (ఫైల్)

**విశాలాంధ్ర-వీరులపాడు:** జయంతి గ్రామనికి చెందిన శతాదక వృద్ధురాలు వజ్రాల రామకోటమ్మ (102) బుధవారం మృతి చెందారు. రామకోటమ్మ లక్ష్మారెడ్డి దంపతులకు 10 మంది సంతానం. వీరిలో 8 మంది కుమారులు, ఇద్దరు కూతురులు, నలుగురు కుమారులు మరణించగా ప్రస్తుతం నలుగురు కుమారులు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వజ్రాల రామకోటమ్మ మృతదేహాన్ని అఖిల భారత రెడ్ల సంక్షేమ సంఘము ఉపాధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి గురువారం సందర్శించి నివాళులర్పించాడు. టీడీపీ నాయకులు చీదిరాల భారతరెడ్డి, మార్కెటింగ్ యార్డు మాజీ డైరెక్టర్ చీదిరాల సత్యనారాయణరెడ్డి సంతాపం తెలిపారు.

## రంగాపురంలో టీడీపీ నాయకుల నిరసన

**విశాలాంధ్ర-రెడ్డిగూడెం :** నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, దెబ్బతిన్న మామిడి ఎకరాకు రూ. 50వేలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని రంగాపురం గ్రామంలో టీడీపీ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నూజివీడులోని మామిడి ఎక్స్‌పర్ట్ ఛాంబర్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ మంత్రి కలెక్టర్‌తో మాట్లాడి మామిడిని కొనుగోలు చేయించారన్నారు. ప్రభుత్వం మామిడి రైతులపై నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయబాబు, ముప్పిడి నాగేశ్వరరెడ్డి, వేణుగోపాలరెడ్డి, వెంకటరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, బాణావత్ రమేష్, రమేష్‌రెడ్డి, పరసా కిరణ్, చిన్ని, అశోక్‌రెడ్డి, ఇజ్రాయేల్, కృష్ణారావు, డేవిడ్, బాలస్వామి, నర్సయ్య, సువర్ణరాజు, జగదీష్, రాంబాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

**విశాలాంధ్ర-చల్లపల్లి :** మోపిదేవిలోని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని ఉమ్మడి కృష్ణ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాము దంపతులు గురువారం దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన హారిక దంపతులు ఆలయ ఆవరణలోని నాగపుట్టలో పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గల నాగవల్లి వృక్షం వద్ద హారిక, రాము దంపతులు ముడుపులు చెల్లించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వారికి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకల్లు నరసింహారావు లు చైర్మన్ తో పాటు ఉన్నారు.

## చంద్రబాబు సభకు భారీగా తరలి వచ్చిన మహిళలు

**విశాలాంధ్ర-గుడివాడ :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గుడివాడలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రనికి' కార్యక్రమానికి గురువారం ఉమ్మడి కృష్ణజిల్లాలో 2వ రోజు గురువారం కార్యక్రమానికి గుడివాడలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడివాడలోని పామర్రురోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు రోడ్లన్ని పసుపు జెండాలు, తోరణాలతో మునిగిపోయాయి. గుడివాడ నియోజవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, టిడిపి నాయకుడు ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాములు చంద్రబాబు సభను జయప్రదం చేసేందుకు జనసమీకరణను అధిక సంఖ్యలో పాల్గొనేలా చేశారు. యువత బైకు ర్యాలీ, డిజెలతో పట్టణమంత మరో మెగాయి. స్థానిక నెహుచౌక్‌లో అత్యధిక సంఖ్యలో మహిళాలు చంద్రబాబు కోసం బారులు తీరారు.

## నియంతల పాలనల అంతానికి
# ప్రచార భేరి మోగించాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు**

**విశాలాంధ్ర-విజయవాడ** : దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద బీజేపీ సాగిస్తున్న రాజ్యాంగ రహిత అప్రజాస్వామ్య, జాతి ప్రతిష్టతను, మనుగడను మంటకలిపే విధంగా వినాశక విధానాలను సమాజంలో ఎండగట్టి మరోక మారు అధికారంలోకి రానీయకుండా చేసేందుకు ఈ నెల 14వ తేదీ నుంచి సీపీఐ తలపెట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమాన్ని ఎన్టీఆర్ జిల్లాలో జయప్రదం చేసేందుకు సీపీఐ శ్రేణులు భేరి మోగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు అన్నారు. విజయవాడ దాసరిభవన్‌లో గురువారం తూము కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో సీహెచ్.కోటేశ్వరావు, డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్‌లు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అనుసరిస్తున్న రాక్షస పాలన, మన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంత పోకడలను ఎండగట్టి దేశంలోనూ, రాష్ట్రంలోనూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సీపీఎంతో కలిసి సంయుక్తంగా ఉద్యమ కార్యాచరణను జయప్రదంగా నిర్వహించాలని కోరారు. అందుకు జిల్లా వ్యాప్తంగా విజయవాడ నగరం, అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాలు వాడవాడల ఈ ప్రచార కార్యక్రమాన్ని బహిరంగ సభలు, ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు, పాదయాత్రలు కూడలి సమావేశాలు, కరపత్రాల పంపిణీ తదితర రూపాలలో నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించి క్రింద శ్రేణులకు మార్గనిర్దేశాలను సూచించటం జరిగింది.

## నేడు 'ప్రచార భేరి' ప్రారంభ సభ

**విశాలాంధ్ర-విజయవాడ** : మోదీని గద్దె దింపండి, దేశాన్ని కాపాడండి! కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ, విధానాలపై 14వ తేదీ నుండి 26 వరకు "సీపీఐ, సీపీఎం" ఆధ్వర్యంలో జరుగు "ప్రచార భేరి" ప్రారంభం సభ జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాకినేని బసవపున్నయ్య భవన్‌కు స్కూటర్ ర్యాలీగా వెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఉంటుందని తెలిపారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్, సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం(ఎం.పి), సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని వివరించారు.

## విశాలాంధ్ర
## ఎన్టీఆర్ జిల్లా

## ప్రచార భేరిలో విరివిగా పాల్గొనండి

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు** : ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మోదీ హటావో-దేశ్ బచావో పేరుతో ప్రచార బేరి కార్యక్రమ్నా నిర్వహిస్తున్నట్లు సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రహ్మం, మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావు, సీపీఎం నాయకులు దార నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక కర్ల లింగయ్య కళాభవన్‌లో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ, మాతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరంకుశ ధోరణితో వ్యవహారిస్తుందని దుయ్యబట్టారు. దేశసంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని మండిపడ్డారు. ప్రజల్లో కులతత్వాన్ని, మాతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు ఉభయ కమ్యూనిస్టుల పిలుపుమేరకు ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార భేరికి సంబందించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చాట్ల లక్ష్మయ్య, వేల్పుల కాంతయ్య, జక్కులూరి వెంకటేశ్వర్లు, కటారపు కన్నయ్య, సీపీఎం నాయకులు ఓంటేపూడి అంకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 14వ తేదీన ఉదయం 9 గంటలకు తూర్పు బజారు మాలపల్లి వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల్లమాలలు వేసి ఆయన జయంతి వేడుకలు ప్రారంభించి. అమ్మవారి గుడి సెంటర్‌లో పడమర బజారుడౌన్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వరకు ర్యాలీ చేసి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.

### మునేటిలో పడి ఇద్దరు యువకుల గల్లంతు

**విశాలాంధ్ర-కంచికచర్ల:** గనిఆత్కూరులో గురువారం కృష్ణానదిలో సరదాగా ఈతకు వెళ్లి, నదిలో దిగిన ఇద్దరు గల్లంతు కాగా ఒకరు క్షేమంగా ఉన్నారు. గల్లంతైన వారిలో షేక్ షాహిద్, షాకీర్‌లు ఉన్నారు. ఇమ్రాన్ క్షేమంగా ఉన్నారు. వీరు ముగ్గురు పరిటాల గ్రామానికి చెందినవారు. వీరు పరిటాల జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నారు. ఈ విషయమై పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఇద్దరు బాడీలు దొరకడంతో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### అసభ్య ప్రవర్తనకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** ప్రకృతి సేద్య విభాగంకు చెందిన ఒక మహిళా కార్యకర్తపై అసభ్య ప్రవర్తనకు పాల్పడిన వ్యక్తిపై తాము శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని సంబంధిత విభాగం జిల్లా అధికారి శ్రీనివాసరావు తెలిపారు. విస్సన్నపేట మండలానికి చెందిన టి.పవన్ అనే యువకుడు తమ విభాగంలో ఐసీఆర్పీ బాధ్యతలు నిర్వర్తిస్తారని, అతనితోపాటు, విధులు నిర్వర్తించే మరో మహిళా కార్యకర్త పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధితురాలి ఫిర్యాదు మేరకు అతనిని సస్పెండ్ చేసినట్లు వివరించారు.

### ఎంపీడీఓ సచివాలయం తనిఖీ

**విశాలాంధ్ర-గంపలగూడెం** : మండలంలోని కొత్తపల్లి సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ భారత్ సర్వే గృహ నిర్మాణ పొజిషన్ సర్టిఫికెట్స్ జారీ, ఈ సేవ సర్వీసులు, బయోమెట్రిక్ హాజర్ పరిశీలించారు. మహిళా కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, మరియు సంక్షేమ సహాయకులు పాఠశాలను తనిఖీ చేయాలని తెలిపారు.

### మట్టి నమూనాలు సేకరణ

**విశాలాంధ్ర-ఎ కొండూరు** : మండలంలో రైతు భరోసా కేంద్ర క్షేత్ర సిబ్బంది వారికి "మట్టి పరీక్ష - శిక్షణా వారం" కార్యక్రమాన్ని ఏఓ షేక్.టిప్పుసుల్తాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ భూమిలో మొక్కలకు లభ్యమగు పోషక పదార్థాల మోతాదును, భూమిలో ఉన్న సమస్యలు తెలుసుకొనుటకు చేయు మట్టి నమూనా పరీక్షను భూసార పరీక్ష అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి.నరేంద్ర, ఏఈవో ఏ.రామ చంద్రరావు, ఆర్.బి.కే. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### మండల్‌కు ఘన నివాళి

**విశాలాంధ్ర-విజయవాడ** : బీపీ మండల్ వర్ధంతిని పురస్కరించుకొని వైసీపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు అంబటి నాగ రాధా కృష్ణ యాదవ్ గురువారం బీపీ మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వెనుకబడిన తరగతుల వారికి చేసిన మేలును విశేషంగా కొనియాడారు. బీపీ మండల్ వెనకబడిన తరగతుల వారికి సూర్యచంద్రులు అయితే ఆ ప్రసరించే వెలిగే జగన్మోహన్ రెడ్డి అని ,అణగారిన వర్గాలకు చేయూతనిస్తూ వారు ఆత్మగౌరవంతో జీవనం సాగించేందుకు వీలుగా వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నారని చెప్పారు. సమాజంలో అసమానతలను తొలగించేది విద్య అని గుర్తు ఎరిగి విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అత్యంత దిగువ స్థాయి వర్గాలలో జన్మించిన వారికి సైతం హక్కుగా అందిస్తున్నారని తెలిపారు. అధికారంలో సైతం వారికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఒక విప్లవాత్మక మార్పునకు ఒక సామాజిక సంస్కర్తగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**- పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : జి.కోటేశ్వరరావు**

**విశాలాంధ్ర-విజయవాడ** : వేసవిలో నీటి ఎద్దడి నివారణకు నగర పాలక సంస్థ చర్యలు చేపట్టాలని, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అద్యక్షులు జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నగర సమితిల ఆధ్వర్యంలో గురువారం చలపల్లి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్, సహాయ కార్యదర్శి ఏ.చందు, బి.సుధీర్, నగర నాయకులు ఇ.అయ్యప్ప, జగదీష్, ఎస్.కిషోర్, కె.శివ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చీకటి సైదారావు, నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కాళ్ల విజయ్, నాయకులు పాశం అంజనేయులు, లాల్ మోహన్, ఐ.ఆంజనేయులు, లంకే సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన ఓటర్ల జాబితా : కలెక్టర్

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక)** : ఓటర్ల జాబితాల్లో చేర్పులు, తొలగింపులను ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించి ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఇవోలు, ఏఆర్‌వోలు, ఈఆర్‌వోలతో సచివాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఓటర్ల జాబితాలో చేర్పులు తొలగింపులు, ఓటర్లకు పీవీసీ-ఇపీఐసీ(ఎలక్ట్రోరల్ ఫోటో ఐడెంటి కార్డు) పంపిణీ తదితర అంశాలపై గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయం నుంచి వీడియో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7,914 కొత్తగా ఓటర్లు నమోదు కాగా 46,347 ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో నమోదు, తొలగింపు ప్రక్రియలో ఎన్నికల నిబంధనల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని 2023 మార్చి 26 నాటికి జిల్లాలో 15,95,354 ఓటర్లు నమోదయినట్లు తెలిపారు. పీవీసీ-ఇపీఐసీ(ఎలక్ట్రోరల్ ఫోటో ఐడెంటి కార్డు) ఓటర్లకు స్పీడ్ పోస్టు ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో మొదటిసారి ఓటరుగా నమోదు, ఒక నియోజకవర్గంలో నుండి మరో నియోజకవర్గానికి బదిలీపై నమోదుకు సమర్పించే ఫారం 6, ఓటరు తొలగింపుకు ఫారం 7, మోడిఫికేషన్, క్లెయిమ్స్, అబ్జెక్షన్స్‌కు సమర్పించే ఫారం 8, తదితర దరఖాస్తులకు సంబంధించి పరిష్కరించే ప్రక్రియ వేగంగా జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో డెమోగ్రాఫీకల్లీ సిమిలర్ ఎంట్రీస్ (డిఎస్ఈ) ఫోటో సిమిలర్ ఎంట్రీస్(పిఎస్ఇ) సంబంధించి ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని వివరించారు.

## మోదీ ప్రజా వ్యతిరేక విధానాల నుండి దేశాన్ని కాపాడండి

**విశాలాంధ్ర-విజయవాడ** : మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల నుంచి దేశాన్ని కాపాడలనే ఉద్దేశ్యంతో ఈ నెల 14 నుండి 26వ తేదీ వరకు మోడీ ప్రజావేదిక విధానాలపై సీపీఐ, సీపీఎం తలపెట్టిన ఉమ్మడి పోరాటంలో భాగంగా శుక్రవారం జరిగే ప్రారంభ సభకు ప్రజలు పాల్గొనాలని కోరుతూ గురువారం సింగ్‌నగర్ 58వ డివిజన్‌లో ప్రజలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలని చెప్పి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నగర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.వి భాస్కర్ రావు పిలుపునిచ్చారు. స్థానిక 58 వ డివిజన్లో వ్యాపార కూడళ్ళలో ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రాలను అందించి సభకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ, టి బ్రహ్మాజీ, బి లోకేష్ బాబు, సీహెచ్ గురవయ్య, పి నాగరాజు పాల్గొన్నారు.

## రవి కాలువ వాల్ ఫ్రేమ్ పనులు ప్రారంభం

**విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్)** : నగరం లోని కాలువ గట్ల సుందరీకరణలో భాగంగా రవిస్ కాలువ వాల్ ఫ్రేమ్ పనులను గురువారం స్థానిక 27వ డివిజన్‌లో అధికారులు ప్రారంభించారు. ముఖ్యంగా కాలువ గట్ల ప్రాంతాలు అభివృద్ధి ద్వారా నీటి కాలుష్యం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ అభిప్రాయ పడ్డార.సుందరీకరణ పనులు చేపట్టే విధంగా సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులు డివిజన్ కార్పొరేటర్ కొండాయ గుంట మల్లీశ్వరి బలరామ్‌కి, అధికారులకు, సచివాలయం ఇంజనీర్లు విజయ్, రహీమ్‌కు సొసైటీ కార్యదర్శి కొండాయ గుంట రాము ధన్యవాదాలు తెలిపారు.

## మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట** : పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ చైర్‌పర్సన్ గురువారం ఉదయం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు పలు సూచనలు చేసారు. పట్టణం నందు పారిశుద్ధ్య నిర్వహణపై అనేక ఫిర్యాదులు వచ్చుచున్నాయని, పట్టణంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారిని ఆదేశించారు. పారిశుద్ధ్య వర్కర్లు సచివాలయ శానిటరీ సెక్రెటరీ లేదా మేస్త్రీ పురమాయించిన పనులను తూ.. ఛ.. తప్పకుండా పాటించాలని ఆదేశించారు. పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేట పట్టణంగా తీర్చిదిద్దుటలో మీ వంతు భాధ్యత మీరు నిర్వహించాలి తెలిపారు. ఇంటిటికి రోజు వారి చెత్త సేకరణ, కాలువలు పూడిక తీయుట మొదలగు పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలి తెలిపారు. ఈ సందర్భంగా గేదె/ఆవుల పెంపకం దారులు వారి గేదె/ఆవులను రోడ్లపై బందించి ఉండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటమేకాక పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగుచున్నదని, కావున ప్రజలు కూడా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కరొన మళ్ళీ వ్యాపించే అవకాశాలు ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జలియన్ వాలా బాగ్ నృత్య నాటకం

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట):** జలియన్ వాలా బాగ్ సంస్కరణలు దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎం.జి.రోడ్డు శరత్ చంద్ర ఐఎఎస్ అకాదమి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని తెలియచేసేందుగాను గురువాకం కళాశాల ఆవరణలో 'జలియన్ వాలాబాగ్ ' నృత్య నాటకం రూపకాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జలియన్ వాలా బాగ్ సంఘటనను గుర్తుచేస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరినీ నివాళులు అర్పించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలో చేసి చూపించారు. ఈసందర్భంగా శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట విధానాన్ని రౌలత్ చట్టం, జలియ్వాలాబాగ్ ఉదంతం మొత్తం మార్చివేశాయన్నారు. ఈ సన్నివేశాల వలన గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. ముఖ్యంగా నేటి విద్యార్థులు భావి భారత పౌరులనే ఉద్దేశంతో విద్యార్థుల్లో దేశ భక్తికి పెంపొందించడం కోసం, స్వాతంత్ర్య పోరాట విలువలను, స్వాతంత్ర్య సరమయోధుల త్యాగాలను తెలియచేసేందుకు ఈనాటక రూపకాన్ని తమ విద్యార్థులు ప్రదర్శించారని తెలిపారు. తమ సంస్థ ఐఎఎస్ కోచింగ్తో పాటు సాంఘిక, సాంస్కృతి, సామాజిక అంశాలు క్రీడల పట్ల విద్యార్థులను ప్రోత్సహించాలనే ప్రధాన ఉద్దేశంతోనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

**R. Sita Maha Lakshmi,**
W/o. Ambarishaiah, D.No. 1-4/4-6, Sankara Matham Street, K.Koti Nagar, Vijayawada-12.

పైన తెలిపిన అడ్రస్‌నందు నా క్లయింటు నివాసము ఉంటున్నారు. **ది. 10-4-2023వ** తేదీన నా క్లయింటు భవానీపురం బ్యాంక్ సెంటర్‌లోని జిరాక్స్ షాప్ వద్దకు జిరాక్స్ తీసుకొనుటకు సంచిలో పెట్టుకొని ఆటోలో వెళ్ళగా అక్కడ నా క్లయింటు వద్ద గల చేతి సంచి పోయినది. సంచిలో నా క్లయింటు తాతగారైన ఎ.వి.ప్రసాదరావు గారు వ్రాసి రిజిష్టర్ చేయించిన ఒరిజినల్ వీలునామా దస్తావేజు **నెం. 144/1993, ది. 30-8-1993**న ఎస్ఆర్ఓ. తాడేపల్లిగూడెం యొక్క ఒరిజినల్ వీలునామా మరియు ముఖ్యమైన ఇతర కాగితములు, సుమారు రూ.210 నగదు గల సంచి గైరుపీలు అయినది. ఎంత విచారించినను దొరకలేదు. కావున ఎవరికైనను సంచి మరియు అందులోని ఒరిజినల్ వీలునామా, ఇతర కాగితములు దొరికిన యెడల క్రింద తెలిపిన అడ్రస్సుకు లేక పైన నా క్లయింటు అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరని యావన్మందికి తెలియ చేయుచున్నాను. తెచ్చి ఇచ్చిన వారికి తగిన బహుమతి పొందగలరని తెలియపరుచుచున్నాను.

**D. Anil Kumar,** B.Com., L.L.B.
Advocate,
Resi : Krishna Bharathi Towers, Flat No.201, Vundavalli Centre, Tadepalli (M), Guntur (Dt).,
Vijayawada, Dt : 13-04-2023
Cell : 9885762320



**ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్ టైలర్‌పేట, పీతల కనకయ్య వీధి డోర్ నెం: 14-6-40/2, నివాసి **గూడూరు సాయిరెడ్డి** అనే నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ **నంబర్: G6191754, తేదీ:07-03-2023** న చిట్టినగర్ సెంటర్ నుండి KBN కళాశాల వరకు చేసిన ప్రయాణంలో సంచిలో వున్న ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామలో లేక క్రింద ఫోన్ నంబర్‌కు తెలియపరచగలరు. **సెల్:9010300131**



**NOTICE**

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA**

**I.A. No. 140/2022 in O.S. No. 160 of 2021**

Between:-
1. Vasireddy Udaya Bhanu (died)
2. Vasireddy Amruthavalli.
3. Patibandla Vatsala.

**- Petitioners / Plaintiffs**
and
**Kudaravalli Venkatanarasaiah**
**- Respondent / Defendant**

To
**Kudaravalli Venkatanarasaih, S/o Sriramamurthy,** Hindu, aged about 60 years, Business, D-No.40-24-17/11, Nethaju Road, Sriramamurthy Veedhi, Patamata Lanka, Vijayawada City, N.T.R. District.

Whereas the petitioners / proposed plaintiffs have instituted a petition against you for adding them as 2nd and 3rd plaintiffs in the above suit, you are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition or who shall be accompanied by some other person able to answer all such questions on **17-04-2023 at 10-30** O'clock in the forenoon to answer the claim and you are by directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.

Take notice that, in default of your appearance on the day before mentioned the petition will be heard and determined in your absence,

//By order of the Court//

**B. Venkata Ramaiah,** Advocate.
Jaggaiahpet.-521175 N.T.R. District.
cell : 9848458095



**Indiabulls ఇండియాబుల్స్ ఎస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం:- వన్ ఇంటర్నేషనల్ సెంటర్, టవర్-1, 4వ అంతస్తు, సేనాపతి బపత్ మార్గ్, ఎల్ఫిన్‌స్టోన్ రోడ్, ముంబై-400013. CIN-U67110MH2006PLC305312

**స్వాధీనత ప్రకటన - అనుబంధం-IV**
**[(స్థిరాస్తి కొరకు) నిబంధన 8(1)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 నిబంధన 3తో చదువబడు సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఇండియాబుల్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు/సహ-రుణగ్రహీతలైన **మెస్సర్స్ గ్రాఫ్స్ ఎంటర్‌ప్రైజెస్, చిగురుపాటి రామారావు, సి.హెచ్.పరిమళ మరియు వేణు గోపాల్ దాసరి** లకు ఈ నోటీసులో తెలిపినట్లు సంబంధిత సౌకర్యంపై తదుపరి వడ్డీ + వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో కలిసి మొత్తం **రూ.1,05,75,120.65 (ఒక కోటి ఐదు లక్షల డెబ్బై ఐదు వేల నూట ఇరవై రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే)**లను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ తేది: **08-12-2022** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది మరియు 21.12.2022న న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) & విశాలాంధ్ర (తెలుగు) దినపత్రికలలో ప్రచురించడమైనది.

**ఈ నోటీసును ఇండియాబుల్స్ రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతకు సక్రమంగా అందించింది.** ఇంకా, SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం **ఇండియాబుల్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**కు అనుకూలంగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్. ("బీఐఎల్") అనే క్రెడిటార్/లెండర్ పైన పేర్కొన్న రుణగ్రహీతలు/లోన్ ఖాతాతో పాటు అంతర్లీన సెక్యూరిటీలతో పాటు మొత్తం బకాయి ఉన్న రుణం యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీని కేటాయించినట్లు రికార్డులో ఉంది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది సర్ఫేసి చట్టం, 2002") సెక్షన్ 3 కింద **CIN No.U67110MH2006PLC305312** మరియు **వన్ ఇంటర్నేషనల్ సెంటర్, టవర్-1, 4వ అంతస్తు, సేనాపతి బాపట్ మార్గ్, ఎల్ఫిన్‌స్టోన్ రోడ్, ముంబై-400013** వద్ద నమోదిత కార్యాలయం కలిగియుండి **ఇండియాబుల్స్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**గా కంపెనీల చట్టం, 1956 నిబంధనల ప్రకారం విలీనం చేయబడింది మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)లో అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదు చేయబడిన **ఇండియాబుల్స్ ఎస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**కు అనుకూలంగా రుణం/ఆర్థిక ఆస్తులను కేటాయించడానికి అనుగుణంగా "ఏఆర్‌సి IX ట్రస్ట్" యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తూ ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబీఎల్)లో అడుగుపెట్టింది. మరియు మొత్తం బకాయిలను తిరిగి పొందేందుకు మరియు సెక్యూరిటీని అమలు చేయడానికి అర్హత పొందింది.

సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేదీ: 08-12-2022 నాటి నోటీసు ప్రకారం రుణగ్రహీత, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (12) కింద నియమితులైన **ఇండియాబుల్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తనకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదివే సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) ప్రకారం సంక్రమించిన అధికారాల వినియోగించి క్రింద వివరించిన హామీగా పెట్టిన ఆస్తులు/స్థిర/చర ఆస్తులను **2023 ఏప్రిల్ 12వ తేదీన** స్వాధీనం చేసుకున్నారు.

నోటీసులో పేర్కొన్నట్లుగా సంబంధిత సౌకర్యంపై తెలిపినట్లుగా తదుపరి వడ్డీ + వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవాటితో కలిసి మొత్తం కలిసి 30-11-2022 నాటికి **రూ.1,05,75,120.65 (ఒక కోటి ఐదు లక్షల డెబ్బై ఐదు వేల నూట ఇరవై రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే)**ల కొరకు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదని మరియు ఈ ఆస్తి యొక్క ఏవైనా లావాదేవీలు "ఏఆర్‌సి IX ట్రస్ట్" యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తూ న్న **ఇండియా బుల్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** ఛార్జికి లోబడి యుండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

పై ఖాతాలో మా కంపెనీకి తాకట్టు పెట్టిన/అప్పగించిన/ఛార్జి చేసిన/తనఖా పెట్టినటువంటి స్వాధీనం చేసుకున్న ఆస్తుల యొక్క వివరాలు ఈ కింది విధంగా:

**స్థిర ఆస్తుల యొక్క వివరాలు:**

**మెస్సర్స్ గ్రాఫ్స్ ఎంటర్‌ప్రైజెస్‌కు మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న శ్రీ చిగురుపాటి రామారావు తండ్రి తిరుపతయ్య (విక్రయ దస్తావేజు పత్రం నం.4170 ఆఫ్ 2005, తేదీ: 19-12-2005) యొక్క ఆస్తి - షెడ్యూల్-1 ఆస్తి:-** కృష్ణా జిల్లా విజయవాడ, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ పరిధులు, గుణదల రిజిస్ట్రార్ ఆఫీస్ ఏరియా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గవర్నర్‌పేట, దుర్గయ్య వీధి, ఎన్.టీ.ఎస్. నం.408, బ్లాక్ నం.10, రెవిన్యూ వార్డ్ నం.9, మున్సిపల్ వార్డ్ నం.23, పాత అసెస్‌మెంట్ నం.20335, కొత్త అసెస్‌మెంట్ నం.181184,డోర్ నం.27-19-51 ఆధారంగా ఉన్న గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తు ఆర్.సి.సి భవనం నందు 975 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు, 975 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో రెండవ అంతస్తు, 975 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో మూడవ అంతస్తుతో పాటు 200 చదరపు గజాల (167.226 చదరపు మీటర్లు) మొత్తం విస్తీర్ణంలో 120 చదరపు గజాలు (100-33 చదరపు మీటర్లు) విస్తీర్ణపు అవిభాజ్య వాటా. **హద్దులు: మొదటి ఐటం: గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులతో పాటు 189 చదరపు గజాల స్థలం: తూర్పు:** దుర్గయ్య వీధిగా పిలిచే మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** గాజవల్లి పుల్లయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** మద్దాలి శివరామకృష్ణయ్య ఆస్తి, **ఉత్తరం:** 2వ ఐటం. **రెండవ ఐటం:** 11 చదరపు గజాల దారి. **తూర్పు:** దుర్గయ్య వీధిగా పిలిచే మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** 1వ ఐటం, **పడమర:** మద్దాలి శివరామకృష్ణయ్య ఆస్తి. **ఉత్తరం:** రాజ్‌దర్బార్ హోటల్ కాంపౌండ్ గోడ.

**మెస్సర్స్ గ్రాఫ్స్ ఎంటర్‌ప్రైజెస్‌కు మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న శ్రీ చిగురుపాటి రామారావు తండ్రి తిరుపతయ్య (విక్రయ దస్తావేజు పత్రం నం.1257 ఆఫ్ 2005, తేదీ: 30-03-2005) యొక్క ఆస్తి. షెడ్యూల్-2 ఆస్తి:**కృష్ణా జిల్లా విజయవాడ, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ పరిధులు, గుణదల రిజిస్ట్రార్ ఆఫీస్ ఏరియా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గవర్నర్‌పేట, దుర్గయ్య వీధి, ఎన్.టీ.ఎస్. నం.408, బ్లాక్ నం.10, రెవిన్యూ వార్డ్ నం.9, మున్సిపల్ వార్డ్ నం.23, పాత అసెస్‌మెంట్ నం.20335, కొత్త అసెస్‌మెంట్ నం.181184, డోర్ నం.27-19-51, ప్రస్తుత డోర్ నం.27-18-91, ఆధారంగా ఉన్న గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తు ఆర్.సి.సి భవనం నందు 1500 చదరపు అడుగుల తో గ్రౌండ్ ఫ్లోర్, 1450 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో స్టిల్ట్ ఫ్లోర్‌తో పాటు 200 చదరపు గజాల (167.226 చదరపు మీటర్లు) మొత్తం విస్తీర్ణంలో 80 చదరపు గజాలు (66-89 చదరపు మీటర్లు) విస్తీర్ణపు అవిభాజ్య వాటా. **హద్దులు: మొదటి ఐటం: గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులతో పాటు 189 చదరపు గజాల స్థలం: తూర్పు:** దుర్గయ్య వీధిగా పిలిచే మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** గాజవల్లి పుల్లయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** మద్దాలి శివరామకృష్ణయ్య ఆస్తి, **ఉత్తరం:** 2వ ఐటం. **రెండవ ఐటం: 11 చదరపు గజాల దారి. తూర్పు:** దుర్గయ్య వీధిగా పిలిచే మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** 1వ ఐటం, **పడమర:** మద్దాలి శివరామకృష్ణయ్య ఆస్తి. **ఉత్తరం:** రాజ్‌దర్బార్ హోటల్ కాంపౌండ్ గోడ.

**తేది: 12.04.2023**
**ప్రదేశం: విజయవాడ**

**సం/- అధీకృత అధికారి,**
**ఇండియాబుల్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరఫున**
**(ఇండియాబుల్స్ ARC IX ట్రస్ట్ ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)**

# సకాలంలో భూ సర్వే ప్రక్రియ పూర్తి

## జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా ఈనెల 20వ తేదీ లోగా సర్వే రాళ్ళను పాతే ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే పనుల ప్రగతిని సీసీఎల్‌ఏ కార్యాలయం నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, అదనపు కార్యదర్శి ఏఎండీ.ఇంతియాజ్, జేసీ ప్రభాకరరెడ్డి గురువారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టరుసు ఇతర అధికారులు పాల్గొన్నారు. నగరంలోని కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నుండి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ సర్వే ప్రక్రియకు సంబంధించి సర్వే రాళ్ళను పాతే ప్రక్రియ(స్టోన్ ప్లాంటేషన్) వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాకు కేటాయించిన 24,169 సర్వే రాళ్ళలో ఇప్పటికే 20 వేలకుపైగా రాళ్ళను పాతడం జరిగిందని, మిగిలిన వాటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామన్నారు. రీసర్వే వివరాలను వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియలో భాగంగా 14 గ్రామాలకుగాను ఇప్పటికే 6 గ్రామాలకు సంబంధించి వివరాలను అప్‌లోడ్ చేయడం జరిగిందని మిగిలిన 8 గ్రామాలకు సంబంధించిన వివరాలను ఈ నెల 20వ తేదిలోపు అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ హక్కు పత్రాల అప్‌లోడ్‌కి సంబంధించి 12,647 పత్రాలకుగాను 12 వేలకుపైగా అప్‌లోడ్ చేయడం జరిగిందని మిగిలిన ప్రక్రియను మే 5వ తేదిలోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైనింగ్ ఇంటీరియర్ డిజైనింగ్‌కు ఉజ్వల భవిష్యత్తు

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** ఫ్యాషన్ డిజైనింగు రంగాన్ని ఎంచుకున్న మహిళలకు ఉజ్వలభవిశ్యత్తు ఉంటుందని సమన విద్యాసంస్థల అధినేత సమాన మూసవి పెర్కొన్నారు . గురవారం సమన ఫ్యాషన్ విద్య సంస్థల ప్రాంగణములో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో అమె ఇటీవల ఫ్యాషన్ రంగంలో కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు . సమాన మాట్లాడుతూ ఫ్యాషన్ రంగాన్ని ఉపాధి గా ఎంచుకుంటున్న వారికి పుష్కలమైన అవకాశాలు ఎదురుంటున్నాయన్నారు . ఫ్యాషన్ విద్యను అభ్యసించే వారు బహుకొద్దికాలంలోనే ఉపాధిని పొందుతున్నారన్నారు . అనేక కార్పొరేట్ సంస్థలు ఫాషన్ రంగంలోని ప్రవేశించడంతో ఫాషన్ డిజైనర్లకు డిమాండు బాగా ఉందన్నారు . రిలయన్స్ టాటా వంటి పెద్ద కంపెనీలు ఫాషన్ సెక్టారుకు విస్తరించడం ఫాషన్ రంగంలో శుభ పరిణామ క్రమం అని పెర్కొన్నారు . విజయవాడ లో మొట్టమొదటిసారిగా ఏర్పాటయిన సమన విద్యాసంస్థలు దేశ వ్యాప్తంగా విస్తరిస్తూ ఉన్నామన్నారు . పేరుగాంచిన విశ్వవిద్యాలయాలతో సమన కు అనుబంధం కుదరటంలో విద్యార్థులకు ఫాషన్ కోర్సులు పూర్తవ్వగానే ఉపాధి అవకశాలు తలపు తడుతున్నాయన్నారు . కోవిద్ ఉపద్రవంలో చిక్కుకుపోయిన ఫాషన్ రంగం ప్రస్తుతం కోలుకుంటా వుందన్నారు . ఆన్లైన్ షాపింగులకు వినియోగదారులు ఎక్కువమంది మొగ్గుచూపడం ఫాషన్ డిజైనర్లకు వరంగా మారిందన్నారు . అద్భుతమైన ప్రతిభాపాటవాలకు ఇప్పుడు తగిన గుర్తింపు లభించిందన్నారు . విద్యార్థులు లాంగుటెర్మ్ కోర్సులను వదిలెసి ఫాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను చదవటానికి ఇష్టపడ్తున్నారన్నారు . చదువుతూనే ఉపాధి లభిస్తున్న ఫాషన్ డిజైన్ , ఇంటిరీయర్ డిజైన్ల కు యువత , గృహిణులు ఇప్పుడు ఆకర్షశితులవుతున్నారన్నారు. ఫాషన్ డిజైనింగ్ కోర్సులకు ఉన్న ప్రధాన్యతను గుర్తించి ఉపాధి కి మార్గాలు సుగమవుతాయన్నారు .

## నగరంలో 'ఉగ్రం' చిత్ర యూనిట్ సందడి

**విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :** కామెడీ పాత్రలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన అల్లరి నరేష్ ఉగ్రం సినిమాలో ఒక పవర్ఫుల్ పోలీస్ పాత్రలో కొత్తగా మే 5 న ప్రేక్షకుల ముందుకు వస్తున్నానని హీరో అల్లరి నరేష్ తెలిపారు. ఉగ్రం సినిమా ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని ఒక హోటల్లో ఉగ్రం చిత్ర యూనిట్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో అల్లరి నరేష్ ,మాట్లాడుతూ సామాన్యుడికి ఒక సమస్య వస్తే పోలీసులు దగ్గరికి వస్తాడు అదే పోలీస్ కి ఒక సమస్య వస్తే ఎక్కడికి వెళ్తాడు అనే కదాంసంతో రూపొందించిన ఉగ్రం చిత్రన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇప్పుడు వరకు 59 చిత్రాలు పూర్తి అవ్వడం జరిగిందని , 60 చిత్రం ఉగ్రం సినిమా ను ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు. తదనంతరం దర్శకుడు విజయ్ కనకమెడల మాట్లాడుతూ నాంది చిత్రం తర్వాత సేమ్ యూనిట్ తో ఉగ్రం చిత్రాన్ని నిర్మించానన్నారు. నరేష్ ని ఇప్పటివరకు అందరూ కామెడీ హీరో గానే చూశారనీ, ఈ చిత్రం ద్వారా ఒక పవర్ఫుల్ హీరోగా అందరూ చూస్తారన్నారు. ఫ్యామిలీ డ్రామా తో పాటు ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ నిజాయితీగా వర్క్ చేస్తే ఎలా ఉంటుందో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకి చూపించనున్నామన్నారు. ఈ సమావేశంలో మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల, హీరోయిన్ మర్నా తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 'అన్ని మంచి శకునాలే' చిత్ర బృందం సందడి

**విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) :** నగరం లోని ఓ హోటల్ లో "అన్నీ మంచి శకునములే" చిత్రం ప్రమోషన్ ను ఏర్పాటు చేశారు. ఈ చిత్రం మే 18న విడుదల కానున్న తరుణంలో చిత్రం ప్రమోషన్ లో భాగంగా హీరో సంతోష్ శోభన్, హీరోయిన్ మాళవిక ,డైరెక్టర్ నందిని ఈ ప్రమోషన్ లో పాల్గొని సందడి చేశారు. అనంతరం డైరెక్టర్ నందిని రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని,స్వప్న సినిమా బ్యానర్స్ లో అశ్విని దత్ నిర్మాతగా ఈ చిత్రం తెరకెక్కనుందని ఆమె తెలిపారు.నరేష్ ,రాజేంద్రప్రసాద్, గౌతమి, షావుకారు జానకి, వంటి ఎంతోమంది సీనియర్ నటులతో ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకి రానుందని ఆమె తెలియజేశారు.మిక్కీ జే మేయర్ మ్యూజిక్ ఎంతో ఆహ్లాదంగా ఉండబోతుందని, చిత్రంలోని పాటలు అందరినీ అలరిస్తాయని పేర్కొన్నారు.

## 15 నుంచి కియా ఈవీ6 బుకింగ్స్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్):** కియా ఇండియా తన కియా ఇవి6 బుకింగ్స్ ను ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రీమియం విద్యుత్ వాహనాన్ని రెండు వేరియంట్లలో విడుదల చేసిందన్నారు. ఈ డిజైన్, టెక్నాలజీ అద్భుతంగా ఉంటుందనీ, అంతర్జాతీయంగా దీన్ని ఆవిష్కరించినప్పటి నుంచి బహుళ పురస్కారాలు గెలుచుకుందన్నారు. విద్యుత్ వాహనాల్లో చరిత్ర సష్టించింది" అని కియా ఇండియా ఎండి, సిఇఒ తే జిన్ పార్క్ పేర్కొన్నారు.

## ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించిన క్రోమా

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** టాటా గ్రూప్‌నకు చెందిన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ క్రోమా, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తూ మదనపల్లె, ఒంగోలులలో తమ మొదటి స్టోర్‌లతో పాటుగా విజయవాడలో తమ 11వ స్టోర్‌ను ప్రారంభించినట్లుక్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ అవిజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. మిత్రానగరంలో మొట్టమొదటి జాతీయ స్థాయి లార్జ్ ఫార్మాట్ స్పెషలిస్ట్ ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్‌గా నిలిచిన క్రోమా, 550కు పైగా బ్రాండ్ల వ్యాప్తంగా 16వేలకు పైగా ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా అవిజిత్ మాట్లాడుతూ, తమ నూతన స్టోర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఎనికెపాడు, మదనపల్లె, ఒంగోలులో ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామని అన్నారు.

## బీఎస్6 ఫేజ్ 2 కోసం తమ ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటర్స్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** ఇసుజు మోటర్స్ ఇండియా తమ మొత్తం వాహనాలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బీఎస్6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తమ ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్ కు నూతన ఫీచర్లను జోడించిందన్నారు. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత, ఉద్గార ప్రమాణాలను అందిస్తాయని వివరించారు.

## రియల్‌మి నార్జో ఎన్55 ఆవిష్కరణ

**విశాలాంధ్ర-విజయవాడ:** భారతదేశంలో అత్యంత నమ్మకమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మి నార్జో ఎన్ సిరీస్‌లో తన మొట్టమొదటి ఆఫర్‌ను ఆవిష్కరించింది. రియల్‌మి నార్జో ఎన్55 అమెజాన్ ప్రత్యేక స్మార్ట్‌ఫోన్ ఇది. ఫ్లాగ్షిప్-లెవల్ సెన్సార్తో 64 మెగాపిక్సెల్ కెమెరా, 33 వాట్ ఛార్జింగ్‌ను అందిస్తుంది. ఇది మూడు ముఖ్యమైన లక్షణాలను అందించే మినీ క్యాప్సూల్ కూడా కలిగి ఉంది. నార్జో ఎన్ సిరీస్ స్టైల్, యుటిలిటీ కలయిక, దాని పుష్కలమైన అత్యాధునిక ఫీచర్లు, స్టైలిష్ డిజైన్, శక్తివంతమైన పనితీరు దీని ప్రత్యేకత. అమెజాన్‌తో నిరంతర షాపింగ్ అనుభవాన్ని నిర్ధారించడానికి, నెక్స్ట్-జెన్ పరికరాలను జెన్-జెడ్ కు తీసుకురావడానికి రియల్‌మి నార్జో కట్టుబడి ఉంది. 33 వాట్ ఛార్జింగ్, 64 మెగాపిక్సెల్ ఏఐ కెమెరాతో రియల్‌మి నార్జో ఎన్ 55 సెగ్మెంట్ మొదటి స్మార్ట్‌ఫోన్, ఇది జెన్-జెడ్ వినియోగదారులకు నమ్మదగిన అనుభవాన్ని అందిస్తుంది.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే గురుకుల పాఠశాలల్లో 5 నుండి 8వ తరగతుల్లో ప్రవేశాలకు ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈనెల 24వ తేదీలోగా అన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంషున్నీసా బేగం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్య, ఉచిత వసతి, పౌష్టికాహారంతో కూడిన భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా భోధనను అందించేందుకు ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ ద్వారా గురుకుల పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులు https://apms.apcfss.in ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థు లకు మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు మే 20వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్షల్లో అర్హత పొందిన వారికి ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. భవానిపురంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో బాలికలకు, మచిలీపట్నం చిలకలపూడిలో గురుకుల పాఠశాలల్లో బాలు రులకు ప్రవేశానికై ముస్లిం మైనార్టీ విద్యార్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు.

## శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ఆధ్వర్యంలో సహస్ర చండీయాగం

### -ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరి గౌతమ్ రెడ్డి

**విశాలాంధ్ర విజయవాడ (వన్ టౌన్) :** శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి మే మూడో తేదీ వరకు జరగనున్న సహస్ర చండీయాగం, కుంభాభిషేకం కార్యక్రమాలు ప్రజలకు, రాష్ట్రానికి ఎంతో శుభకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరి గౌతమ్ రెడ్డి అన్నారు. గురువారం సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహస్ర చండీయాగం సందర్భంగా 72 అడుగుల ఎత్తైన మహా చండి మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమని అన్నారు. ఎంతో మహిమాన్వితమైన శ్రీదేవి కరుమారి అమ్మన్ ఆశీస్సులు ప్రజలపై ఉంటాయన్నారు. సహస్ర చండీయాగం కార్యక్రమానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తామని చెప్పారు. పవిత్ర కృష్ణా నది తీరాన అమ్మవారి సన్నిధిలో జరిగే సహస్ర చండీయాగం వలన ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని ఆకాంక్షించారు. కరోనావంటి విపత్తుల నుండి ప్రజలను కాపాడేందుకు సహస్ర చండీయాగం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ అధ్యక్షులు, ప్రముఖ గజల్ కళాకారుడు మూడు సార్లు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించిన గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీదేవి కరుమారి అమ్మన్ ఎంతో మహిమాన్విత శక్తి గల పరాశక్తి అన్నారు.

ప్రజలకు శ్రీదేవి కరుమారి అమ్మన్ అమ్మవారు కరుణాకటాక్షాలను అందజేయాలని కోరారు. దేవాలయాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. శక్తిపీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 27 నుండి మే 3 తేదీ వరకు తలపెట్టిన సహస్ర చండీ యాగం ప్రత్యేకతను వివరించారు. 72 అడుగుల ఎత్తున మహాచండి విగ్రహం దేశంలోనే మొట్టమొదటిసారిగా సహస్ర చండీయాగం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సహస్ర చండీయాగములో పాల్గొనే వారికి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా తోడు ఉంటుందని చెప్పారు. శ్రీదేవి కరుమారి అమ్మన్ భక్తురాలు సునీత మాట్లాడుతూ ఇక్కడ సహస్ర చండీయాగం నిర్వహిస్తుండటం విజయవాడ ప్రజల పూర్వజన్మ సుకృతం అని అన్నారు. మహిళలు అమ్మవారి కుంకుమార్చన చేసుకోవచ్చని చెప్పారు. వెయ్యి మంది మహిళలకు అమ్మవారి పసుపు, కుంకుమ, చీర జాకెట్లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు, శ్రీ విష్ణు పారాయణ మండలి కన్వీనర్ ఎమ్ సత్య శ్రీహరి, ఆలయం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, ఆలయ అర్చకులు దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** అగ్ని ప్రమాదాలు నివారించండి దేశ ప్రగతిలో భాగస్వాములు కండి. అనే నినాధంతో అగ్నిమాపక శాఖ అదికారులు ఈ నెల 14వ తేది శుక్రవారం నుండి 20వ తేది గురువారం వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. వారంరోజుల పాటు అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు వాటి చర్యలు అగ్ని ప్రమాదాలు జరక్కుండగా పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ అవగాహనా కార్యక్రమాలో సాదారణ జాగ్రత్తలు వంటింట్లో జాగ్రత్తలు ప్రమాద వశాత్తు బట్టలకు అగ్ని అంటుకుంటే, గృహంలో అగ్ని సభవిస్తే విద్యుత్ వలన అగ్ని ప్రమాదాలు జరక్కుండగా పాఠశాలలు ఆసుపత్రులు వాణిజ్య సదుపాయాల్లో, గోదాములు గిడ్డంగులలో అగ్ని ప్రమాదాలు జరక్కుండగా నివారణా చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో, ఖర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు జరక్కుండగా నివారణా చర్యలను సూచించనున్నారు. అకస్మాత్తగా అగ్ని ప్రమాదం జరిగితే 101 కు సమాచారం ఇవ్వాల్సి ఉంది. అవనిగడ్డ అగ్నిమాపక కేంద్రాలలో ఎన్నో సంవత్సరాలుగా సిబ్బంది కొరత వేధిస్తున్నప్పటికి ఉన్న సిబ్బందితోనే అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెంటనే చేరుకొని మంటలు చుట్టు ప్రక్కలకు ఎగబాక్కుండగా సాయశక్తులా కృషి చేస్తున్నారు. నేటి నుండి ప్రారంభం అయ్యే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రం వద్ద పాదచారులకు దాహార్తిని తీర్చేందుకు శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు చేతుల మీదగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## కొనసాగిన జనసైనికుల నిరసనదీక్ష

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** అవనిగడ్డ, కోడూరు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలంటూ కోరుతూ నియోజకవర్గ జనసేనా పార్టీ చేపట్టిన నిరసన రిలే నిరహార దీక్షలు గురువారం 2వ రోజుకు చేరాయి. గడిచిన 7 సం॥లుగా రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణికులు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మొదటి రోజు దీక్ష చేపట్టిన అధికార పార్టీ నేతలు జనసైనికులపై విమర్శలు కురిపించారు. రహదారి నిర్మాణానికి టెండర్లు పూర్తి అయి పనులు ప్రారంభించే సమయంలో దీక్షలు చేయ్యడం ఆశాస్పదంగా ఉందని వైసిపి నేతలు చేసిన విమర్శలపై జనసైనికులు ఘాటుగా స్పందించారు. రహదారి నిర్మాణానికి టెండర్లు పూర్తి అయితే ఇప్పటి వరకు ఎందుకు బహిరంగం చేయ్యలేదో చెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మజూరు చేసిన 35 కోట్లకు టెండర్లు పూర్తి అయ్యాయా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజూరు చేసిన 20 కోట్లకు టెండర్లు పూర్తి అయ్యాయో సహిరంగంగా సమాదానం చేప్పాలని జనసైనికులు డిమాండ్ చేశారు. నిత్యం వేలాది మంది రహదారిపై ప్రయాణం చేయ్యలేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రహస్యంగా పనులు ప్రారంభించాల్సిన అవసరం ఏముందని కాంట్రాక్టర్ వివరాలు కూడా బహిరంగ పరచాలని లేని పక్షంలో అబద్దాలు చెబుతున్నామని ప్రజలకు క్షమాపణలు చేప్పాలని జనసైనికులు హితవు పలికారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేవరకు పలు రూపాల్లో జనసైనికులు నిరసన వ్యక్తం చేస్తేనే ఉంటామని హేచ్చరికలు జారీ చేశారు. 2వ రోజు నిర్సన దీక్షకు మచిలీపట్నం పార్టీ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ దీక్షా శిభిరానికి విచ్చేసి సంఘీభావం తెలియచేసి దీక్షలో కూర్చున వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. నిరసన దీక్షకు పార్టీలకు అతీతంగా పలువురు సంఘీభావం తేలిపి మద్దతు పలుకుతున్నారు. మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరుగుతున్న ఈ నిరసనా కార్యక్రమంలో మోదుమూడి గ్రామ సర్పంచ్ బచ్చు బేబి, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కమిటీ కార్యదర్శి లంకే యుగంధర్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు లీగల్‌సెల్ ప్రధానకార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు కమిటీ సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్ కోడూరు, మోపిదేవి, ఘంటసాల మండలాల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, పూషడపు రత్నగోపాల్, యంపటిసిలు బొబ్బన భాను, కటికల వసంత్, పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, తోట ఆంజనేయులు, వీర మహిళలు, బాదర్ల లోలాక్షుడు, కమతం సురేష్, తుంగల నరేష్‌లతో పాటు పెద్దఎత్తున జనసైనికులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ జయంతిని వాడవాడల క్రమశిక్షణ

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** వాడవాడల ప్రపంచ మేధావి అంబేద్కర్ జయంతి వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని మాల మహానాడు నేత దోవా గోవర్ధన్ పిలుపునిచ్చారు.గురువార ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 14వ తేది శు క్రవారం భారత రత్న డా॥ బిర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాల్లో జ్ఞానాన్ని శీలాన్ని క్రమశిక్షణగా వేదజల్లండి. వేల సంవత్సరాలుగా అనుభవిస్తున్న కుల మతాల అజ్ఞానాన్ని వీడండి విద్యనేర్చి ఉద్యోగాలు రాజకీయ పదవులు అదిష్టించి ఉన్నశిఖరాలకు ఎదుగుతున్న ప్రజలందరు భౌతిక జ్ఞానాన్ని ఈ సమాజంలో వేతజల్లాలన్నారు. ఎప్రియల్ 14 ను ఐక్యరాజ్యసమితి నేషనల్ నాలెడ్జిడేగ ప్రకటించిందంటే డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఈ ప్రపంచానికి జ్ఞాన దినోత్సవంగా పేర్కోనడం మన దేశానికే గర్వకారణం అన్నారు. అంబేద్కర్ జయంతి ర్యాలీలు నిర్వహించేవారు క్రమశిక్షణతో ఇతరులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సభలు సేవా కార్యక్రమాలు నిర్వహించే వారు ఈ సమాజానికి ఉన్నతమైన ఆలేచనలు కలిగించే విధంగా ప్రేరణ కలిగించాలన్నారు.అంబేద్కర్ జయంతి వేధికలపై ఎటువంటి పూజా కార్యక్రమాలుమత ప్రచారాలు రాజకీయ ప్రసంగాలు లేకుండా భౌతిక జ్ఞానం శీలం, ప్రజ్ఞల గురించి వివరించడమే ఆ మహానీయుడికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.

## నిరుపయోగంగా ట్రాక్టరు

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** దాతలు పంచాయితీలకు అందిస్తున్న సహాకారం బూడిదలో పోసిన పన్నీరుగానే మిగులుతుంది. అవనిగడ్డ పంచాయితీ కార్యాలయానికి 2 పెద్ద ట్రాక్టర్లును ఒక చిన్న ట్రాక్టరును రహదారిపై ఉన్న చేత్తను తొలగించేందుకు దాతలు అందచేశారు. అందులో చిన్న ట్రాక్టరు మరామత్తులకు గురి కావడంతో పంచాయితీ సిబ్బంది ఆ ట్రాక్టర్‌ను వారి కార్యాలయంలోనే వినియోగించకుండా గోడ ప్రక్కకు చేర్చారు. దీనితో ఆ వాహనం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ మరింతగా క్షీణించుకుపోతుంది. అధికారులు దాతల సహాకారాన్ని సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో దాతలు ఏవిధంగా ముందుకు వస్తారో అని పలువురు చర్చించుకుంటున్నారు. సంబందిత శాఖా అధికారులు ఇప్పటికైనా గోడ ప్రక్కకు చేరిన చిన్న ట్రాక్టరుకు మరామత్తులు నిర్వహించి వినియోగంలోకి తేస్తారో లేదో వేచి చూడాలి.